## ఎవరు తీసుకున్న గోతిలో వాళ్లు పడడం అంటే ఇదేనేమో.





ఐపీఎల్ 2026లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. క్రికెట్ లెజెండ్ విరాట్ కోహ్లీ ఇచ్చిన సలహానే ఆయన కొంపముంచింది. లక్నో సూపర్ జెయింట్స్ యువ సంచలనం ప్రిన్స్ యాదవ్, కోహ్లీ చెప్పిన చిట్కానే ఉపయోగించి ఆయన్ని డకౌట్ చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీపై లక్నో 9 పరుగుల తేడాతో గెలుపొందింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రిన్స్ యాదవ్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "గత మ్యాచ్ తర్వాత నేను విరాట్ భయ్యాను కలిసి సలహా అడిగాను. అప్పుడు ఆయన నాతో.. 'బంతి ఒక లెంత్ వద్ద స్వింగ్ అవుతున్నప్పుడు, దానిని మార్చకు. అదే లెంత్‌ను కంటిన్యూ చేయి' అని చెప్పారు" అని ప్రిన్స్ తెలిపాడు. సరిగ్గా అదే చిట్కాను కోహ్లీ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు ప్రిన్స్ ప్రయోగించాడు. బంతి స్వింగ్ అవుతుండటంతో పదే పదే ఒకే లెంత్ మీద బంతులు వేసి కోహ్లీని కన్ఫ్యూజ్ చేశాడు. ఫలితంగా రెండో బంతికే కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు.9 ఏళ్ల తర్వాత తొలిసారి..ఐపీఎల్ చరిత్రలో ఛేజ్ మాస్టర్?గా పేరున్న విరాట్ కోహ్లీకి ఇది ఒక చేదు జ్ఞాపకం. లక్ష్య ఛేదనలో కోహ్లీ డకౌట్ (0) అవ్వడం దాదాపు 9 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. 213 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి, కోహ్లీ వికెట్ పడటంతోనే మ్యాచ్ లక్నో వైపు మలుపు తిరిగింది. ప్రిన్స్ యాదవ్ వేసిన ఆ బంతి బ్యాట్ మరియు ప్యాడ్ మధ్య నుంచి దూసుకెళ్లి వికెట్లను ఎగరగొట్టడం చూసి స్టేడియంలోని అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.
మిస్ ఫీల్డ్ నుంచి మ్యాచ్ విన్నర్ వరకుఅంతకుముందు ఇన్నింగ్స్‌లో మొహమ్మద్ షమీ బౌలింగ్‌లో ప్రిన్స్ యాదవ్ ఒక చిన్న మిస్ ఫీల్డ్ చేశాడు. కానీ ఆ వెంటనే తేరుకున్నాడు. తర్వాతి బంతికే జాకబ్ బెథెల్ క్యాచ్ పట్టి తన తప్పును సరిదిద్దుకున్నాడు. తన ఫోకస్ దెబ్బతినకుండా చూసుకున్నానని ప్రిన్స్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ప్రిన్స్ మొత్తం 3 కీలక వికెట్లు తీసి లక్నో విజయంలో హీరోగా నిలిచాడు. లక్నో ప్లేఆఫ్ ఆశలు సన్నగిల్లినా, ప్రిన్స్ యాదవ్ వంటి ప్రతిభావంతులు దొరకడం ఆ జట్టుకు పెద్ద ఊరట.మిచెల్ మార్ష్ విధ్వంసకర సెంచరీముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో జట్టులో మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీ (111 పరుగులు) బాది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. లక్నో నిర్ణీత 19 ఓవర్లలో 209/3 పరుగులు చేయగా, ఆర్‌సీబీ 203 పరుగులకే పరిమితమైంది. వాన దేవుడు ఆటంకం కలిగించినా, లక్నో బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేసి గెలుపును సొంతం చేసుకున్నారు. వరుసగా ఆరు ఓటముల తర్వాత లక్నోకు ఇది మొదటి విజయం కావడం విశేషం.

## 15 ఏళ్లకే రికార్డుల వేట షురూ..




ఐపీఎల్ 2026 సీజన్‌లో తన సంచలన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీపై ఇంగ్లాండ్ మాజీ దిగ్గజాలు మైకేల్ వాన్, ఫిల్ టఫ్నల్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజాల రికార్డులను బద్దలు కొడుతున్న వైభవ్, 21 ఏళ్లకే రిటైర్మెంట్ ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదని వారు అభిప్రాయపడ్డారు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ యువ సంచలనంపై ప్రస్తుతం క్రికెట్ లోకంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన స్టిక్ టు క్రికెట్ పోడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లో మైకేల్ వాన్, ఫిల్ టఫ్నల్, అలిస్టర్ కుక్, డేవిడ్ లాయిడ్ ఐపీఎల్ అంశాలపై చర్చించారు. ఇందులో వైభవ్ సూర్యవంశీ గురించి మైకేల్ వాన్ మాట్లాడుతూ ఆసక్తికర గణాంకాలను బయటపెట్టారు. "ఐపీఎల్‌లో క్రిస్ గేల్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ (30 బంతులు) రికార్డును ఈ అబ్బాయి దాదాపు టచ్ చేశాడు, అప్పుడే 35 బంతుల్లో సెంచరీ కొట్టేశాడు. ఒకే సీజన్‌లో అభిషేక్ శర్మ వేసిన 42 సిక్సర్ల రికార్డును కూడా దాటేలా ఉన్నాడు, ఇప్పటికే 37 సిక్సర్లు బాదాడు" అని వాన్ కొనియాడారు.
21 ఏళ్లకే బర్న్ అవుట్?చర్చ మధ్యలో ఫిల్ టఫ్నల్ జోక్యం చేసుకుంటూ, వైభవ్ వెళ్తున్న వేగం చూస్తుంటమైకేల్ వాన్ స్పందిస్తూ.. "అవును, అప్పటికే అతడి దగ్గర కావాల్సినంతో 21 ఏళ్ల కల్లా అతడు అలసిపోయి రిటైర్మెంట్ ప్రకటించినా ఆశ్చర్యం లేదని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి మైకేల్ వాన్ స్పందిస్తూ.. "అవును, అప్పటికే అతడి దగ్గర కావాల్సినంత డబ్బు పోగవుతుంది, హాయిగా రిటైర్మెంట్ తీసుకోవచ్చు" అని నవ్వుతూ అన్నారు. అయితే వైభవ్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తే వచ్చే జూలైలో భారత్ తరపున ఇంగ్లాండ్ పర్యటనకు లేదా ఐర్లాంమైకేల్ వాన్ స్పందిస్తూ.. "అవును, అప్పటికే అతడి దగ్గర కావాల్సినంత డ్ పర్యటనకు ఎంపిక కావాలని వాన్ ఆకాంక్షించారు.వేలంలో వైభవ్ ధర ఎంత ఉండొచ్చు?అలిస్టర్ కుక్ మాట్లాడుతూ.. వైభవ్ కాంట్రాక్ట్ గురించి చర్చించారు. రాజస్థాన్ రాయల్స్ ఈ కుర్రాడిని వదులుకోదని, ఒకవేళ వేలంలోకి వస్తే మాత్రం ధర ఆకాశాన్ని తాకుతుందని అభిప్రాయపడ్డారు. 15 ఏళ్ల వయసులోనే ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమంగా సిక్సర్లు కొట్టే బ్యాటర్ ఎవరైనా ఉన్నారంటే అది వైభవ్ సూర్యవంశీనే అని కుక్ స్పష్టం చేశారు. వైభవ్ బ్యాటింగ్‌లో ఉన్న పవర్, టైమింగ్ చూస్తుంటే అతడు టీమిండియా భవిష్యత్తు స్టార్‌గా మారుతాడని అందరూ నమ్ముతున్నారు.

## తండ్రిగా ప్రమోషన్ పొందిన టీమిండియా కెప్టెన్



టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ (స్కై) ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతున్న వేళ సూర్య దంపతులకు తీపి కబురు అందింది. సూర్యకుమార్ భార్య దేవిషా శెట్టి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ వార్త తెలియగానే సోషల్ మీడియా వేదికగా అభిమానులు, తోటి క్రికెటర్లు ఈ న్యూ పేరెంట్స్?కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, దేవిషా శెట్టి 2016లో వివాహం చేసుకున్నారు. వీరిద్దరిది కాలేజీ రోజుల్లో మొదలైన ప్రేమకథ. ముంబైలో చదువుకుంటున్న రోజుల్లో దేవిషా డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన సూర్య, ఆ తర్వాత ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహమైన పదేళ్ల తర్వాత ఈ దంపతులు ఇప్పుడు తొలిసారి తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందారు. ఈ ఏడాది మార్చిలోనే దేవిషా బేబీ షవర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా, అప్పటి నుంచి ఫ్యాన్స్ ఈ గుడ్ న్యూస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
సూర్యకుమార్ యాదవ్‌కు 2026 సంవత్సరం ఎంతో కలిసివచ్చింది. ఇటీవల ఆయన కెప్టెన్సీలోనే టీమిండియా టీ20 వరల్డ్ కప్ 2026 టైటిల్‌ను ముద్దాడింది. అంతర్జాతీయ స్థాయిలో కెప్టెన్‌గా సక్సెస్ సాధించిన సూర్యకు, ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో తండ్రిగా బాధ్యతలు పెరిగాయి. మైదానంలో 360 డిగ్రీల షాట్లతో ప్రత్యర్థులను వణికించే సూర్య, తన కూతురి రాకతో జీవితంలో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నారు.ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి ఏమాత్రం బాగాలేదు. ఆడిన 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలు మాత్రమే సాధించి పాయింట్ల పట్టికలో వెనుకబడి ఉంది. మే 10న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో రాయ్‌పూర్‌లో ముంబై తలపడాల్సి ఉంది. అయితే భార్య ప్రసవం దృష్ట్యా సూర్య జట్టుతో కలిసి రాయ్‌పూర్ వెళ్లలేదని సమాచారం. దీంతో ఆర్సీబీతో జరిగే కీలక మ్యాచ్‌కు సూర్య దూరం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన కుటుంబంతో గడపాలని సూర్య భావిస్తుండటంతో మేనేజ్‌మెంట్ కూడా అందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఖాతాదారులకు బంపర్ ఆఫర్.. జీరో బ్యాలెన్స్ ఉన్నా రూ.10,000 వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు! ఎలాగో తెలుసుకోండి




భారత ప్రభుత్వం సామాన్య ప్రజల కోసం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన' (పీఎంజేడీవై) బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. కేవలం బ్యాంకు ఖాతా తెరవడమే కాకుండా, సామాన్యులకు ఆర్థిక భరోసా కల్పించే అనేక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఈ ఖాతా ఎందుకు అంత ప్రత్యేకమో ఇప్పుడు చూద్దాం:రూ.10,000 ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యంజన్ ధన్ ఖాతాలోని అత్యంత ముఖ్యమైన ఫీచర్ ఓవర్‌డ్రాఫ్ట్. మీ ఖాతాలో అసలు డబ్బు (జీరో బ్యాలెన్స్) లేకపోయినా, అత్యవసర సమయంలో మీరు రూ.10,000 వరకు బ్యాంకు నుండి తీసుకోవచ్చు. ముందుగా రూ.2,000 వరకు ఎటువంటి నిబంధనలు లేకుండా ఓవర్‌డ్రాఫ్ట్ లభిస్తుంది. అలాగే ఖాతాను కనీసం 6 నెలల పాటు సక్రమంగా నిర్వహించిన వారికి రూ.10,000 వరకు ఈ సౌకర్యం అందుతుంది.ఉచిత బీమా సౌకర్యం:ఈ ఖాతా తెరిచిన వారికి ప్రభుత్వం ఉచితంగా బీమా సౌకర్యాన్ని కల్పిస్తుంది. ప్రమాద బీమా : ఖాతాతో పాటు ఇచ్చే రూపే డెబిట్ కార్డుపై రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా లభిస్తుంది. జీవిత బీమా సదుపాయం కూడా ఉంది.అర్హత కలిగిన ఖాతాదారులకు రూ.30,000 వరకు జీవిత బీమా కవరేజీ ఉంటుంది.సాధారణ సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వ) లేకపోతే బ్యాంకులు జరిమానా విధిస్తాయి. కానీ జన్ ధన్ ఖాతాలో ఎటువంటి బ్యాలెన్స్ లేకపోయినా ఎటువంటి ఛార్జీలు పడవు. ప్రభుత్వ పథకాల నగదు నేరుగా ఖాతాలోకి వస్తాయి. గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, పెన్షన్లు వంటి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా ఈ ఖాతాల్లోకే జమ అవుతుంది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం ఉండదు.సులభమైన బ్యాంకింగ్ సేవలు:దేశవ్యాప్తంగా ఎక్కడైనా సులభంగా నగదు బదిలీ చేసుకోవచ్చు. ఖాతాదారులకు ఉచితంగా రూపే డెబిట్ కార్డు , మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఈ ఖాతా ద్వారా బీమా, పెన్షన్ పథకాలను సులభంగా పొందవచ్చు.ఖాతా తెరవడానికి అర్హతలు:భారతీయ పౌరుడై ఉండాలి.కనీసం 10 ఏళ్లు పైబడిన వారు ఎవరైనా ఈ ఖాతా తెరవవచ్చు.ఆధార్ కార్డు, ఫోటో ఉంటే సరిపోతుంది. ఒకవేళ ఆధార్ లేకపోతే ప్రభుత్వం గుర్తించిన ఇతర పత్రాలతో ఖాతా ప్రారంభించవచ్చు.

## సంక్షోభంలో ప్రపంచం.. భారత్ రూటు మాత్రం సపరేటు!




పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు ఇప్పుడు భారత ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపడం ప్రారంభించాయి. ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరగడం, వాణిజ్య మార్గాల్లో అంతరాయాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ బలమైన దేశీయ డిమాండ్, స్థిరమైన బ్యాంకింగ్ వ్యవస్థ, ప్రభుత్వ విధానాల మద్దతుతో ఇప్పటికీ స్థిరంగా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజా నివేదిక పేర్కొంది. ఈ సంక్షోభం ప్రభావం ప్రధానంగా ఇంధన దిగుమతులు, సరఫరా గొలుసులు, ఎగుమతులు, ద్రవ్యోల్బణంపై కనిపిస్తోంది. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్లకు చేరువ కావడంతో దిగుమతి బిల్లు పెరిగే ప్రమాదం ఉంది. దీని ప్రభావం భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలపై పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ధరలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, దీర్ఘకాలంలో ఇది సవాలుగా మారవచ్చని భావిస్తున్నారు.ఇక మధ్యప్రాచ్య దేశాలకు భారత ఎగుమతులపై కూడా ప్రభావం పడుతోంది. రవాణా ఖర్చులు పెరగడం, సరుకు రవాణాలో జాప్యాలు ఏర్పడడం వల్ల తయారీ రంగం ఒత్తిడిని ఎదుర్కొంటోంది. కొన్ని పరిశ్రమలు ఇప్పటికే ముడి పదార్థాల కొరతను ఎదుర్కొంటున్నాయి. విదేశీ పెట్టుబడుల పరంగా కూడా ఒత్తిడి కనిపిస్తోంది. 2026 ప్రారంభ నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారీ మొత్తంలో పెట్టుబడులను ఉపసంహరించుకున్నప్పటికీ, దేశీయ పెట్టుబడిదారులు మార్కెట్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు.అయితే భారతదేశానికి కొన్ని బలమైన అంశాలు మద్దతుగా నిలుస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో

## ఎస్‌బీఐ 444 రోజుల ఎఫ్‌డీలో రూ.2,50,000 పెట్టుబడిపై మీకు ఎంత వడ్డీ లభిస్తుంది?



స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్ల నేటి యుగంలో కూడా మన భారతీయులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డి) అత్యంత సురక్షితమైన, నమ్మదగిన పెట్టుబడి ఎంపిక. మీరు కూడా ఎలాంటి రిస్క్ లేకుండా సురక్షితమైన పెట్టుబడి పెట్టాలనుకుంటే, దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మీ కోసం ఒక గొప్ప అవకాశాన్ని తీసుకువచ్చింది. ప్రస్తుతం ఎస్‌బిఐ తన కస్టమర్లకు వివిధ కాలపరిమితుల ఎఫ్‌డిలపై 3.05% నుండి 7.15% వరకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. ఎస్‌బిఐ 444 రోజుల ప్రత్యేక ఎఫ్‌డి పథకంలో మీరు రూ.2,50,000 పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయంలో వడ్డీతో సహా మీకు ఎంత డబ్బు తిరిగి వస్తుందో తెలుసుకుందాం..ఎఫ్‌డీని ఎంత కాలం పాటు కలిగి ఉండవచ్చు?ఎస్‌బీఐలో మీరు కనీసం 7 రోజుల నుండి గరిష్టంగా 10 సంవత్సరాల కాలపరిమితితో ఎఫ్‌డీ ఖాతాను తెరవవచ్చు. అంటే మీ అవసరాలు, పొదుపును బట్టి మీరు స్వల్పకాలికంగా లేదా దీర్ఘకాలికంగా సులభంగా పెట్టుబడి పెట్టవచ్చు.ఏ పథకం అత్యధిక వడ్డీని అందిస్తుంది?మీరు సాధారణ పౌరులు (60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు) అయితే బ్యాంకు 444 రోజుల ప్రత్యేక 'అమృత్ వర్ష' పథకం మీకు చాలా అనువైనది. ఈ పథకంలో బ్యాంకు 6.45% అధిక వడ్డీ రేటును అందిస్తోంది. అలాగే మన కుటుంబంలోని పెద్దలైన సీనియర్ సిటిజన్లు (60 ఏళ్లు పైబడినవారు), సూపర్ సీనియర్ సిటిజన్లు (80 ఏళ్లు పైబడినవారు) కోసం 5 నుండి 10 సంవత్సరాల దీర్ఘకాలిక ఎఫ్‌డీలపై బ్యాంకు వరుసగా 7.05%, 7.15% అత్యధిక వడ్డీ రేట్లను అందిస్తోంది.మీరు రూ.2,50,000 డిపాజిట్ చేస్తే మీకు ఎంత లాభం వస్తుంది?
ఇప్పుడు అత్యంత ముఖ్యమైన విషయం గురించి తెలుసుకుందాం.. లక్ష రూపాయల పెట్టుబడిపై వచ్చే వడ్డీ గణాంకాల ప్రకారం.. మనం లెక్కించినట్లయితే, రూ.2,50,000ను 444 రోజుల పాటు డిపాజిట్ చేయడం వల్ల మీకు ఈ క్రింది ప్రయోజనాలు లభిస్తాయి.
సాధారణ పౌరుల కోసం: మీరు రూ.2,50,000 డిపాజిట్ చేస్తే మెచ్యూరిటీ సమయంలో మీకు సుమారుగా రూ.20,235 మాత్రమే వడ్డీగా లభిస్తుంది. అంటే 444 రోజుల తర్వాత మొత్తం సొమ్ము మీ చేతికి రూ.2,70,235 వస్తుంది.
వయోవృద్ధులకు (60ం సంవత్సరాలు): వయోవృద్ధులకు బ్యాంకు నుండి కొంచెం ఎక్కువ రాబడి లభిస్తుంది. రూ.2.5 లక్షల పెట్టుబడిపై వారికి సుమారుగా రూ.21,858 వడ్డీ లభిస్తుంది. అందువల్ల మెచ్యూరిటీ నాటికి

